Regd. No. H. NB. 18 విడిప్రతి 60 పైసలు శుక్రవారం 13-2-1981

రామా స్టీల్స్
(హోల్ సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు - సిమ్లా హోటల్ వద్ద
నెల్లూరు-3
ఫోన్ : 2017 రెసి : 2027
అన్నిరకముల ఇనుపసామానులు
విక్రయించబడును.
మరియు మా అనుబంధ సంస్థ
సౌత్ ఈస్ట్ కోల్ కంపెనీ ద్వారా
రాతినె బొగ్గు (కోల్) కొరకు
మమ్ములను సంప్రదించండి

# జమీన్ రైతు

విచ్చేయండి! ఫోన్ 2420
VIMAL
విమల్ సిల్క్ హౌస్
ఆథరైజ్డ్ షోరూమ్
కపురీధి నెల్లూరు-1

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 7

# అంజయ్య అసాధ్యుడే!

ముఖ్యమంత్రి అంజయ్య అసాధ్యుడే! ఆయన్ను అమాంతం దించుకునేవారే అమాయకులు! మంత్రివర్గ పునర్నిర్మాణం చూచినతర్వాత ఈ విధమైన అభిప్రాయం కలుగుతున్నది.

సంఖ్యలోకాని, గుణంలోకాని, స్వరూపంలోకాని, స్వభావంలోకాని - ఏదో తల్లక్రిందులు మార్పు జరుగుతుందని ఊహించినవారు, వెర్రి వెంగళాయిలని రుజువయింది. ఈసారి ఇందిరాగాంధీ ఏదో కానివ్వబోతున్నదని, అంజయ్య ఆటలు సాగవని, పి. వి. మాటే వేదం కాబోతుందని ఊహించడం కూడా శుద్ధ పొరబాటని తేలింది. పార్టీ ఫిరాయింపుదారులు, అవినీతి ఆరోపణలకు గురియైనవారు వదలిపోయరని అసలు సిసలు కాంగ్రెస్-ఐ వరకుతో మంత్రివర్గం పునర్నిర్మించబడుతుందని కలలు కనడం తెలివితక్కువతనమని రుజువయింది. 61 కి బదులు 45: ఇది పెద్ద తగ్గింపా!; అందువల్ల సంఖ్యలో మార్పులేదు. ఫిరాయింపుదారులు, 1980 పార్లమెంటు ఎన్నికలతర్వాత పార్టీలో చేరినవారు సైతం, నిక్షేపంగా అట్లనే వున్నారు. అవినీతులు, గివినీతుల సంగతి ఆలోచించబడనేలేదు. అంతమాత్రానికి ఇంత పత్రికా హడావిడి ఎందుకు? ఈ మార్పు ఎందుకు? ప్రజలను 'ఫూల్స్'ను చేయడానికి కాకుంటే!

> మా రాజకీయ
> పరిశీలకుడు

హైకమాండు లేదు, పి. వీ. లేదు, అంజయ్యే అజేయుడనిపించుకున్నారు: తనమాటే నెగ్గించుకున్నారు తన అభిమానులను, ఆశ్రితులను, మొగమోటస్తులను నిలుపుకోగలిగారు. ఇందిరాగాంధీకి ఏమి చెప్పుకున్నారో, పి. వి. ని ఎట్లా సమర్థించుకున్నారో "దాసరి తిన్నది పెరుమాళ్ళకెరుక"; అగుపడినా అప్రతిష్ఠపాలైనా ఆఖరుకు తనపని చక్కబెట్టుకోగలిగారు అంజయ్య! అందువల్లే అసాధ్యుడంటున్నది!

—కారణ 6 వ పేజీలో




## సంజీవ పల్ప్ అండ్ పేపర్ లిమిటెడ్

సంజీవరావుపేట దగ్గర

గిద్దలూరుకు 10 కి. మీ. దూరాన • ప్రకాశం జిల్లా

వరిగడ్డి, గోగు, కొండగడ్డి మొదలైన ముడిపదార్థాలతో
సంవత్సరానికి 5000 టన్నుల ప్యాకింగ్ పేపరు, పేపరు బోర్డు తయారుచేయబడుతుంది.

| | | | |
|---|---|---|---|
| ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు : | 207 | కేంద్ర సబ్సిడీ : | 15 లక్షలు |
| పరోక్షంగా ఉద్యోగావకాశాలు : | 300 | ఆం. ప్ర. ప. అభివృద్ధి సంస్థ ఋణం : | 60 లక్షలు |
| మొత్తం పెట్టుబడి : | రూ. 1 కోటి 80 లక్షలు | ఆం. ప్ర. ఆ. అభివృద్ధి సంస్థ ఋణం : | 30 లక్షలు |
| షేరు ధనము : | రూ. 50 లక్షలు | బ్యాంక్ ఋణం : | 20 లక్షలు |

గ్రామ ప్రాంతాల్లో, వ్యవసాయమునకు చెందిన ముడిపదార్థాలు చేరువగా స్థాపించబడే
పరిశ్రమకు ప్రజలు అన్నివిధాలా తోడ్పడాలని ప్రార్థన.

– అన్ని వివరాలకు –

డైరెక్టర్లు :- 

పి. గోపాల్ రెడ్డి,
శ్రీరాంనగర్, ఎ. కె. నగర్,
నెల్లూరు-524 004

యల్. కృష్ణారెడ్డి,
శ్రీ చాముండేశ్వరి ఎంటర్ ప్రైజెస్ ఫోన్ : 1341
జేమ్సుగార్డెన్, నెల్లూరు-524 002




30 తేది కావలి చరిత్ర సదస్సు ప్రారంభిస్తున్న ఢిల్లీ ప్రొఫెసర్ శివచంద్ర, కాలేజి ప్రిన్సిపాల్ వై. వి. వెంకటరావు, ప్రొఫెసర్ ఎం. పట్టాభిరామరెడ్డి.

# కావలి సదస్సు

[1వ పేజీ తరువాయి]

ప్రయోజనకరం; పరిశోధనకు పరిశోధనా పత్రాలకన్నా, చర్చలు గోష్ఠులే బాగా ఉపకరిస్తాయి' అంటూ, 'భూస్వామ్యము రైతాంగంలోని పైతరగతివారిని వశంచేసుకొని, వ్యవసాయకూలీలను బానిసలకంటే హీనంగాచూసేవారని, స్వాతంత్ర్యానంతరం ఈ పురాతన భూస్వామ్యవ్యవస్థ అంతరించి పోతున్నదని, ఈస్థితిలో రైతులపట్ల పాత ఆలోచనలు పనికిరావు, కొత్తదృక్పథంలో పరిశోధన జరగాలి అన్నారు. 1920 కి పూర్వం జరిగిన రైతాంగోద్యమాలు ఎక్కడా సమగ్రంగా గ్రంథస్థం కాలేదని. మన జాతీయ దృక్పథలోపానికి ఇది గుర్తని ఆయన వ్యాఖ్యానించారు.

చివర్న, భూస్వామ్యం అంటే ఏమిటి? వ్యవసాయ కూలీలసంఖ్య నానాటికీ వృద్ధి చెందడానికి హేతువేమిటి? రైతు, వ్యవసాయ కూలీలమధ్య సమన్వయం సాధించే మార్గమేమిటి? .... ఈఅంశాలమీద సమగ్రమైన చర్చ జరగాలని సూచించారు, శివచంద్ర.

ఆయన సూచన ఫలించింది. అనుకున్న దానికంటే ఆసక్తిదాయకమైన, విషయప్రధానమైన రీతిలో జరిగాయి, సదస్సు, చర్చ, రెండూ.

మూడురోజుల్లో, మొత్తం నాలుగ సమావేశాలు జరిగాయి; వీటిని వరుసగా, డాక్టర్ వి. వి. రామచంద్రరావు, ప్రొఫెసర్ కె వీరంరెడ్డి, ప్రొఫెసర్ శివచంద్ర, డాక్టర్ కాశీదాసు పురుషోత్తం అధ్యక్షించారు. సమావేశాలలో, పరిశోధనా పత్రాలు సమర్పించిన 35 మంది పరిశోధకులేకాక, రైతాంగోద్యమాలతో ప్రత్యక్ష సంబంధమున్న శ్రీ గజ్జల మల్లారెడ్డి, వై. వి. కృష్ణారావు, శ్రీ పూల సుబ్బయ్యవంటి వారుకూడా హాజరుకావడంవల్ల, సదస్సుకు మరింత సమగ్రత సిద్ధించింది.

పరిశోధనాపత్రాలు కాలానరకు సమకాలీన చరిత్రను, వర్తమాన పరిస్థితులను దృష్టిలోవుంచుకొని రూపొందించినవి కావడంవిశేషం. 1936-40 ప్రాంతాలలో మలబార్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన భూస్వామ్య వ్యతిరేకపోరాటాలు (గోపాలకృష్ణ, కేరళ) పల్నాడు అడవిపుల్లరి సత్యాగ్రహం, అల్లూరి సీతారామరాజు పితూరి (కె వి. రమణారెడ్డి) గుణాల అంక రైతుపోరాటం (చలసాని ప్రసాద్) తెలంగాణా సాయుధపోరాటాలు, శ్రీకాకుళం పోరాటాలు, ఇప్పటి సిరిసిల్ల, జగిత్యాల పోరాటాలు.... వీటన్నింటిమీద పరిశోధకపత్రాలు వచ్చాయి; వీటిమీద సైద్ధాంతికపరమైన చర్చకూడా జరిగింది. ఒక్కొక్క పోరాటం, దాని వైఫల్యాలు విజయాలు, అందుకు కారణాలు, అప్పటి పరిస్థితులు, రైతాంగంపై వాటిప్రభావం.... ఈ మౌలికాంశాలమీద జరిగినచర్చ ఆసక్తిదాయకంగానేకాదు, ఆ పోరాటాల సమగ్రమైన స్వరూపం అవగతమయ్యేందుకుకూడా తోడ్పడింది. కావలి చరిత్ర అధ్యయన కేంద్రం, ఉత్సాహానికి సూచికలు, పట్టుదలకు మంచి నిదర్శనంగా, వారి విజయానికి గుర్తుగా జరిగాయి, ఈ సదస్సు, చర్చలు.

31 తేది మధ్యాహ్నం సదస్సుకు సంబంధించిన ఒక చిన్న పోస్టర్ ను శ్రీ ఒరుగంటి రామచంద్రయ్య ఆవిష్కరించారు. 1 తేది ముగింపుసభ ప్రొఫెసర్ వి. ఎం. రెడ్డి అధ్యక్షించారు. డాక్టర్ జి. రామిరెడ్డి ముగింపుప్రసంగం చేశారు.

★

రుచి ఉంటే చాలదు
శుచికూడా ఉండాలి
రుచి శుచి రెండూవున్న
మాంసాహార భోజనశాల

హొటల్ ఆనంద్
ఎ. సి. డైనింగ్ హాల్
56 సౌత్ బోగ్ రోడ్డు, మద్రాసు-17.

రండి రుచి చూడండి

ప్రో
ఉచ్చూరు ఆదెపరెడ్డి
Phone. 444560

అందమైన అచ్చు పనులకు
సారథి ప్రింటర్స్
నెల్లూరు

భోజన ప్రియులకు భలే మంచి వార్త

నెల్లూరు నడిబొడ్డులో మంచి భోజనశాల లేదన్న కొరత ఇన్నాళ్ళకు తీరుతున్నది.

ఫలహారాలలో పరిపూర్ణత సాధించిన
వెంకటరమణ విలాస్‌లో

తేదీకై
నిరీక్షించండి

భోజనశాల
ప్రారంభిస్తున్నాము.

నెల్లూరీయులకు ఇక నుంచి ప్రతిరోజూ పండుగరోజు!
ప్రతి పూటా పసందైన విందు భోజనం!!

వెంకటరమణ విలాస్
పొగతోట [-] నెల్లూరు

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1 (A. P.)